

సైనిక విరాళాలలో జిల్లాకు మూడో స్థానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గత సంవత్సరం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల పతాకనిధి విరాళాల సేకరణలో చిత్తూరు జిల్లాకు రాష్ట్రంలో మూడోస్థానం లభించిందని జిల్లా కలెక్టరు ఎం.హరి నారాయణన్ తెలియజేశారు. విరాళాల సేకరణలో మంచి పనితీరు కనబరిచిన జిల్లా కలెక్టర్, జిల్లా సైనిక సంక్షేమ అధికారికి గవర్నర్ ప్రశంసాపత్రాలు పంపారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎం.హరి నారాయణన్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.విజయ శంకర్‌రెడ్డికి గవర్నర్ ప్రశంసపత్రాన్ని అందజేసి అభినందించారు.

'సహకారం' సర్వనాశనం

- విజయ డెయిరీ అమూల్ వశం
- పాదయాత్ర హామీ ఏమైంది
- ఆందోళనకు సిద్ధమవుతున్న రైతు సంఘాలు


అమూల్ వశమైన విజయ సహకార డెయిరీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

దేశంలోనే అతిపెద్ద రెండో పాల డెయిరీ అయినటువంటి విజయ సహకార డెయిరీ శకం ముగిసింది. ప్రభుత్వాలు మారినప్పుడలా.... పాలకుల నిర్లక్ష్యంతో చతికిలబడ్డ విజయ సహకార డెయిరీని తెరిపిస్తాం.... పూర్వవైభవం తీసుకొస్తామంటూ ప్రసంగాలతో ఎప్పటికైనా విజయ సహకార డెయిరీ తెరచుకుంటుందేమో అన్న పాడి రైతుల ఆశాలను ఆవిరిచేస్తూ రూ.600కోట్లు రూపాయల విలువ చేస్తే డెయిరీ ఆస్తులను గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ డెయిరీ వశం చేసింది.

జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లో విజయ డెయిరీ, చిత్తూరు షుగర్స్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామన్న మాటలు నీటిమూటలేనన తెలిపోయింది. అధ్యయనాలు, టిటిడి అప్పగిస్తామంటూ చేసిన హంగామా అంతా కాలయాపన కోసమేనా అంటూ రాష్ట్రప్రభుత్వ తీరుపై పాడిరైతులు అసహనం ప్రదర్శిస్తున్నారు. ఇదేక్కడి న్యాయమంటూ సంక్రాంతి తరువాత జిల్లా వ్యాప్తంగా పాడి రైతులను ఏకం చేసి పోరాటాలకు సిద్ధం చేసేందుకు రైతు సంఘాల, విపక్షాలు సిద్ధం అవుతున్నాయి. వారం రోజుల క్రితం విజయ సహకార డెయిరీ ఎదుట నిర్వహించిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం సహకర వ్యవస్థను నాశనం చేసేలా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తీరుపై వామపక్షాల రైతు సంఘాల నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిలువునా అప్పులో కురుకుపోయి అంచెలంచలుగా పతమైన చిత్తూరు విజయ సహకర డెయిరీ గతమెంతో ఘనమైంది. భారత దేశంలోనే అతిపెద్ద రెండో డెయిరీగా చిత్తూరు విజయ డెయిరీ పాల వెల్లువతో విరాజిల్లాంది. 1969లో 6వేల లీటర్లతో చిల్లింగ్ యూనిట్‌గా ప్రారంభమై ఒక దశలో 1995లో 2 నుంచి 2.5 లక్షల లీటర్ల పాలను సేకరించి పాలు, పాల ఉత్పత్తుల విక్రయాలతో పాటు ఎగుమతులు చేసే స్థాయికి చేరుకుంది. ఏడాదికి 400 టన్నుల పాల పొడర్‌ను ఇండియన్ ఆర్మికి, నెలకు 100 నుండి 120 టన్నుల నెయ్యి టిటిడి దేవస్థానాకి సరఫరా చేస్తూ మిగిలిన పాలను ఫ్లేవర్ మిల్క్, వెన్నను ఏపి డైరీ వెడిరేషన్ హైదరాబాద్‌కు విక్రయించేవారు. 1995లో కొత్తడైరీలు, డైరీ విస్తరణకు అనుమతులు నాటి పాలక వర్గం కోరిందంటే నాటి విజయడైరీ పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు.

1992 నుంచి పతనం ప్రారంభం

అప్పటి వరకు ఉన్న పాల సహకార వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చింది. సహకార పాల డెయిరీల స్థానంలో విచ్చలవిడిగా ప్రయివేటు డెయిరీలకు అనుమతుల ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంచే నాటి పాలకులు, రాజకీయ పలుకుడితో అనుమతులు పొంది ప్రైవేట్ డెయిరీలను ఏర్పాటు చేశారు. నాటి అధికారపార్టీ అధినాయకుడు హెరిటేజ్ డెయిరీ కోసం విజయ సహకార డెయిరీని నిలువునా ముంచేశారనే ఆరోపణలు ఉన్నాయి. డెయిరీ మూతపడే నాటికి తెలుగుదేశం నాయకులే ఛైర్మెన్, పాలకవర్గంగా ఉన్నారు. అంచెలంచలుగా పాలసేకరణ తగ్గించడంతో పాటు కార్మికులను విఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపేశారు. క్రమంగా విజయ సహకారా డెయిరీ పాలఉత్పత్తులు మార్కెట్‌లో అమ్మకాలు తగ్గించారు. క్రమంగా 2021లో సహకర విజయ డెయిరీ పాడిరైతులకు అప్పులు తీర్చలేనిస్థితిలో తాత్కాలికంగా మూతపడింది. 2003లో తాత్కాలికంగా పునర్దురించారు. కొంతకాలం మిల్క్‌ఫ్లేవర్ ఉత్పత్తులతో పాటు కోవా అమ్మకాలు చేపట్టారు. తిరిగి 2015లో శాశ్వతంగా విజయ డెయిరీ మూతపడింది. నాటికి అనేక మంది విఆర్ఎస్ తీసుకోకుండా విజయ డెయిరీని తెరిపించాలంటూ సుదీర్ఘకాలం పోరాటాన్ని కొనసాగించారు.

ఆశయాన్ని నీరుగార్చారు..

విజయ సహకార డెయిరీ మూతపడిన రోజు పెనుమూరు మండలం పాడిరైతు వెంకటాచలం నాయుడు కళ్ళుచెమ్మగిల్లాయి. పాలకుల నిజస్వరూపం తెటతెల్లమైంది. సాధారణ రైతుగా చలించిపోయాడు. డెయిరీ ఎదుటే కాళ్ళకున్న చెప్పులు, ఒంటిపై చొక్క వదలి డెయిరీని తెరిపించేంత వరకు వీటిని వేసుకోనంటూ చిత్తూరు నడివీధుల్లో చిత్తూరు గాంధీగా తిరుగుతూ ఏ రాజకీయ పార్టీ, ఏ నాయుడు సభపెట్టినా అక్కడి చేసుకొని విజయ డెయిరీ పునఃప్రారంభంపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ తనదైన శైలిలో నిరసన వ్యక్తం చేస్తూ 2001 నుండి నేటివరకు సుదీర్ఘ పోరాటం చేస్తున్నాడు. బహిరంగ సభల్లో ఈ నాయుడిని అడ్డుకోవడం కోసం పోలీసులు విశ్వప్రయత్నాలు చేసేవారు.


ఈదెల వెంకటాచలం నాయుడు

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలు చిత్తూరుకు వచ్చిన సందర్భాల్లో డెయిరీని తెరిపించదయ్యా అంటూ ప్రత్యక్షంగా వారిని వేడుకున్నారు. జగన్ ప్రభుత్వం పాదయాత్ర హామీ మరచి అమూల్‌కు అప్పగించడంపై వెంకటాచలం నాయుడు రాష్ట్రప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాదయాత్రలో జగన్ మాటలపై విశ్వాసం పోయిందని తన సుదీర్ఘ ఆశయాన్ని జగన్ సర్కార్ నీరుగార్చింటున్నారు. ప్రాణం ఉన్నత వరకు పాడిరైతుల కోసం పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు.

స్పందనకు 174 అర్జీలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనీకలెక్టర్ వై.మేఘ స్వరూప్, డీఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో మొత్తం. 174 అర్జీలు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 79, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ 5, పంచాయత్ రాజ్ 2, రిజిస్టేషన్ అండ్ స్టాంప్ 2, పోలీసు శాఖకు 2, ఇతరులు 9, అన్‌రిజిస్టెడ్ పిటిషన్స్ ఆన్‌లైన్‌లో నమోదు కానివి (రేషన్‌కార్డ్స్, పింఛన్లు ఇతరులు)75, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు, జెసికి, డిఆర్‌ఓకు అందజేశారు. రాష్ట్రప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధికప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.


స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

రాష్ట్ర మహాసభల ర్యాలీలో జిల్లా నాయకులు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సిఐటియు రాష్ట్ర 16వ మహాసభలు భీమవరంలో 2,3,4 తేదీల్లో జరుగుతున్న విషయం తెలిసిందే. మొదటిరోజు సోమవారం భీమవరంలో భారీ కార్మికప్రదర్శన జరిగింది. ఈ కార్మిక ప్రదర్శనలో చిత్తూరు జిల్లా నుంచి కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు. ర్యాలీలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ వేలాది మంది కార్మికవర్గం కదం తొక్కడం అభినందనీయమని అన్నారు. మహిళా కార్మికులు అత్యధిక స్థాయిలో ప్రదర్శనలో పాల్గొనడం చూస్తే వారిపై వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం అవుతున్నదని అన్నారు. రాష్ట్రంలోని వైయస్ జగన్మోహన్‌రెడ్డి కార్మికవర్గ ప్రభుత్వమని గొప్పగా చెబుతున్నారని స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు తీవ్రస్థాయిలో ఉన్నాయని వీటిని మానుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. చిత్తూరు జిల్లా నుండి నాయకులు సురేంద్రన్, చైతన్య, షకీల, పద్మ, వరలక్ష్మి, ధనలక్ష్మి, పెరుమాళ్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కార వేదికగా 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండనిజిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ ప్రజల నుంచి స్వయంగా స్వీకరించారు. స్పందన ఫిర్యాదులు అన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పిని, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి. జగదీష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరితగతిన విచారణ జరిపి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 15 ఫిర్యాదులు అందాయని, వాటిలో చీటింగ్‌కు సంబంధించి 2 కేసులు, వేధింపులు -4, ఆస్తి తగాదాలు -7, పోలీసు సర్వీసెస్ -2 ఫిర్యాదులు అందాయని తెలిపారు. స్పందన కార్యక్రమం అనంతరం గత ఏడాది డిసెంబర్ 29వ తేదీన పోలీసు క్యాంటీన్‌లో పనిచేస్తున్న హోంగార్డు వెంకట్‌కు ఆక్సిడెంట్పై గాయాలయ్యాని దీంతో ఎస్పీ హోంగార్డుకు ఐడిఆర్‌ఎఫ్ నుంచి రూ.30వేల రూపాయల చెక్కును అందజేశారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ మురళి, ఆర్ఐ మధు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి

స్పందన కార్యక్రమంలో 9 వినతులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తొమ్మిది వినతులు అందినట్లు సహాయ కమిషనర్ గోవర్ధన్ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నగర ప్రజలు వివిధ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందించారు. స్పందన కార్యక్రమంలో అందిన వినతులను సకాలంలో విచారణ చేసి పరిష్కరించాలని సహాయ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో మెప్మా -4, ఇంజనీరింగ్ -3, టౌన్ ప్లానింగ్-1, హౌసింగ్ -1 వినతులు అందాయి. ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా- 2023ను సిద్ధం చేయండి

రోల్ అబ్జర్వర్ ప్రద్యుమ్న

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 5వ తేదీ నాటికి దోషరహిత ఓటర్ల జాబితా- 2023ను సిద్ధం చేయాలని చిత్తూరు జిల్లా రోల్ అబ్జర్వర్, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ సెక్రటరీ పిఎస్. ప్రద్యుమ్న పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2023పై నియోజకవర్గాల ఈఆర్‌ఓలతో జిల్లా ఎలక్టరోల్ అబ్జర్వర్, కలెక్టర్ యం.హరి నారాయణన్, జెసి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనీకలెక్టర్ వై.మేఘస్వరూప్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి సమీక్ష నిర్వహించారు. రోల్ అబ్జర్వర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ ఎటువంటి తప్పులు లేని ఓటర్ల జాబితాను ఈనెల 5న ప్రచురించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. జెండర్ రేషియోను పరిశీలించాలని, ఓటర్లజాబితాకు ఆధార్ అనుసంధానంపై ప్రత్యేకదష్టి పెట్టాలన్నారు. నియోజకవర్గాల వారీగా జెండర్ రేషియోను పరిశీలించారు. ఓటర్‌కు ఆధార్ అనుసంధాన ప్రక్రియను 90శాతం పూర్తిచేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఫైనల్ ఎలెక్టర్స్ సంబంధించి చిత్తూరు జిల్లాలో గ్రాడ్యుయేట్స్ -54,287, పట్టభద్రులు- 3,547గా ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఆర్డీఓలు రేణుక శివయ్య, సజన జెడ్‌పిసిఈఓ ప్రభాకర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


ఓటర్ల జాబితా పై అధికారులతో చర్చిస్తున్న ప్రద్యుమ్న

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెలలో గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు అవకాశం ఉందని అనుకున్న నిర్దేశాల మేరకు లక్ష్యాలను చేరాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జిల్లాలో గహనిర్మాణాలపై రివ్యూ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గహనిర్మాణాలను అనుకున్న విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని వారంవారం నిర్దేశించుకున్న లక్ష్యాలను తప్పనిసరిగా చేరేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఈఏడాది 8000 గహాలను పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందని వారానికి 2000 చొప్పున 31మండలాలలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరగాలన్నారు. ఎంపీడీఓలు గహనిర్మాణ సిబ్బంది గహనిర్మాణాలకు సంబంధించి ప్రణాళిక ప్రకారం పనులను వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 26 నాటికి 17497 గహాలు పూర్తి అయ్యాయని, మరో 8వేల గహాలు ఈనెలా ఆఖరికి పూర్తిచేయాలని భావించడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించుకొని కావాల్సిన వస్తువులను లబ్ధిదారులకు సేకరించి సరఫరా చేయించి పూర్తి చేయాలన్నారు. ఈసందర్భంగా గత వారంలో జరిగిన పనుల తీరు గురించి అదేవిధంగా పూర్తిచేసిన ఇళ్ల నిర్మాణాల గురించి క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వద్ద నుంచి కూడా సమాచారం సేకరించారు. కార్యక్రమంలో జెసి ఎస్.వెంకటేశ్వర్ ట్రైనీకలెక్టర్ మేఘస్వరూప్, హౌసింగ్ పీడీ పద్మనాభంలు, మండలాల నుంచి ఎంపీడీవోలు గహనిర్మాణ సిబ్బంది మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


గృహ నిర్మాణ శాఖ అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్

సంక్షేమ పథకాల రథసారథి జగనన్న : ఎమ్మెల్యే


పింఛన్‌దారులకు పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

ప్రజాశక్తి- పెద్దపంజాణి: దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా అర్హత ఉన్న అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం మాత్రమేనని పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్ పెన్షన్ వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి అర్హులను గుర్తించి పార్టీలు చూడకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మండలానికి చెందిన మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల సమస్యలు పట్టించుకోలేదని అటువంటి వ్యక్తి వైసిపి ప్రభుత్వాన్ని జగనన్నని విమర్శించడం తగదని అన్నారు. నూతనంగా మంజూరైన 327పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జగనన్న ప్రభుత్వం రూ.2,250లకి పెంచిందని, ఏటా పెంచుతూ రూ.3వేల వరకు ఇస్తామన్న వాగ్దానం మేరకు 2023 జనవరి 1 నుంచి 2,750కి పెంచి ఇచ్చిన మాటప్రకారం పంపిణీ చేస్తున్నామని అన్నారు. విమర్శలు మాని ప్రజల్లోకి వెళితే జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజలే చెబుతారని అన్నారు.

పంచాయతీ కన్వీనర్ ఎన్నిక

వైసిపి పటిష్టత కోసం పెద్దపంజాణి మండలానికి సంబంధించి నూతనంగా ఎన్నుకోబడిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమీక్ష సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు ఖలీల్‌తో కలిసి పాల్గొని వారికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, జడ్పిటిసి సుష్మాకీర్తి, మండల కన్వీనర్ బాగారెడ్డి, వైస్ఎంపీపీ జీడి బాబు, సర్పంచులు రమేష్‌బాబు, రవికుమార్, చంద్రశేఖర్, చంద్రమోహన్, లతీఫ్, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి తోడ్పడే రోడ్లకు ప్రాధాన్యత

రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా అభివృద్ధికి తోడ్పడే రహదారుల ప్రాదాన్యతను గుర్తించి ఇందుకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలో జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులతోసంబందిత ఇంజనీర్లతో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ సెక్రటరీ, కలెక్టర్ ఎం.హరి నారాయణన్, జాయింట్‌కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనీకలెక్టర్ వై.మేఘ స్వరూప్‌లతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ రహదారుల ప్రాధాన్యతను అధికారులు గుర్తించాలని, ఇందుకు జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణ పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రమాదాల నివారణపై ఆర్టీఓ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో చిత్తూరు- తచ్చురు సంబంధించి 45 హెక్టార్లకు భూసేకరణకు అవార్డు ఆమోదం పొందిందని స్ట్రక్చర్స్ సంబంధించి అవార్డు తయారు చేయడం జరుగుతున్నదని, ఈ ప్రక్రియను ఆర్ అండ్‌బి అధికారులు మూడు రోజుల్లో పూర్తిచేయనున్నారని, బెంగళూరు- చెన్నై ఎక్స్ప్రెస్ హైవేకి సంబంధించి జిల్లాలో ఒకటి మూడు ప్యాకేజీ పనులు జరుగుతున్నాయని అధికారులు సెక్రటరీకి వివరించారు. చిత్తూరు ఆర్‌డిఓ రేణుకా, ఎన్‌హెచ్‌ఏఐ పీడీ.ప్రశాంత్, జిల్లా రవాణా శాఖాధికారి బసిరెడ్డి, ప్రజారవాణా అధికారి జితేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఏపీ ఎన్జీవో సంఘం 2023 టేబుల్ కేలెండర్‌ను సోమవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, ఇతర సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవులు, రఘు, సభ్యులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి..

భక్తుల్లేక బోసిపోయిన తిరుమల

హడావిడి నిర్ణయాలతో అగమ్యగోచరం

ప్రజాశక్తి-తిరుమల

తిరుమల తొలిసారిగా న్యూఇయర్, వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో బోసిపోయింది. తిరుమల తిరుపతి దేవస్థానం గంటకో నిబంధన విధించడమే కారణమని తెలుస్తోంది. ప్రతి ఏటా న్యూ ఇయర్, వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో రోజుకు లక్షపైనే భక్తులు స్వామివారిని దర్శించుకునేవారు. అయితే న్యూ ఇయర్ రోజు 53వేల మంది మాత్రమే భక్తులు దర్శించుకోవడం గమనార్హం. న్యూ ఇయర్ రోజు తిరుమల బోసిపోయి కనిపించడంతో సోమవారం సాయంత్రం 15వేల మంది భక్తులకు హడావిడిగా టికెట్లు ఇచ్చి దర్శనానికి తరలించారు. ఈనిర్ణయంతో టోకెన్లు 6, 7 తేదీల్లో పొందినవారు విస్తుపోయారు. ఆర్భాటపు ప్రకటనలు చేయడం తిరిగి సవరించుకోవడం టిటిడికి పరిపాటిగా మారింది. ఎంతో ప్రతిష్ఠత్మకంగా నిర్వహించాల్సి నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి వెల...వెల పోయింది. తిరుమల కొండపై దర్శనం కోసం వచ్చే భక్తులే కరువయ్యారు. ఒక వైపు టిటిడి 5లక్షల టోకెన్లను ఇచ్చేసి నిలిపేస్తామని... టోకెన్ కల్గిన భక్తులకు మాత్రమే దర్శనమని... ఆర్.టి.సి దర్శన టికెట్టు కల్గిన వారినే బస్సులో ఎక్కనిస్తామని ప్రకటనలు చేశారు. దీంతో ఏకాదశినాడు ఎందుకు తిరుమలకు వెళ్లి ఇబ్బందులు పాలవ్వడమని భక్తులు వెనక్కి తగ్గారు. దీంతో తిరుమల మొత్తం ఖాళీగా మారింది. ఈ ఖాళీని పూరించడం కోసం వెంటనే హడావిడిగా నిర్ణయం తీసేసుకున్నారు. 15వేల మందికి దర్శన టికెట్లు ఏకాదశికే ఇస్తున్నామని చెప్పి కౌంటర్ల వద్దకు భక్తులు చేరుకోవాలని చెప్పారు. అప్పటికే టికెట్లు పొందిన భక్తులు ఆవేదన చెందారు. ఎటు చూసినా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది పహారా ఏర్పాటు చేశారు. పతిమితంగా టికెట్లు ఇచ్చినప్పుడు ఎందుకు వీరంతా అని స్థానికులు, టిటిడి ఉద్యోగులు ముక్కున వేలేసుకున్నారు. జనవరి 1 అంటే శ్రీవారి దర్శనం చేసుకుంటే ఆ సంవత్సరం మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. ఇలాంటి ప్రత్యేక రోజుల్లో ఏర్పాట్లను ప్రత్యక్షంగా ఉన్నతాధికారులు పరిశీలించి నిర్ణయాలు తీసుకుని సామాన్య భక్తులు వచ్చేలా చర్యలు చేపట్టేవారు. అయితే ఈ పర్యాయం ఈఓ ధర్మారెడ్డి లేక పోవడం తో అధికారులలో సమన్వయం కొరవడింది. ఎవరికి వారు నిర్ణయాలు తీసుకున్నారు. గంటలో ప్రకటించి దర్శనానికి రండి అంటే ఎలా ఉంటుంది అని భక్తులు ప్రశ్నించారు. ఉద్యోగులు నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరోవైపు తిరుపతి దేవస్థానం వైకుంఠ ఏకాదశికి విఐపిల సేవలో తరించింది. తెల్లవారుజామున 1.30 గంటల నుంచి దాదాపు నాలుగున్నర గంటల పాటు 'పెద్దల' సేవలో తరించిన టిటిడి, సామాన్యులకు ఉదయం 6 గంటలకు అవకాశం కల్పించింది.

మండలాభివృద్ధికి సమిష్టిగా పనిచేద్దాం..!



ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలాభివృద్ధికి ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కలసి పనిచేయాలని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. సోమవారం సచివాలయ సిబ్బంది ఎంపీపీని మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా సహకరించినప్పుడే మండలం అభివద్ధి చెందుతుందని గుర్తు చేశారు. సచివాలయాల పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడానికి కషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఏడాది గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దష్టి సారించి స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్ది జిల్లాస్థాయిలో ఉత్తమ మండలంగా గుర్తుంచేలా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి వ్యక్తిగత కార్యదర్శి సుబ్రహ్మణ్యం, రమేష్‌బాబు, శేషాద్రి, ఎంపీడీవో మోహన మురళీ, కొల్లాగుంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



ప్రజాశక్తి-యాదమరి: ఎస్టీయూ టీచర్స్ యూనియన్ క్యాలెండర్‌ను ఎంపీడీవో శివరాజన్, మండల విద్యాశాఖాధికారి రుక్మిణమ్మ ఆవిష్కరణ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయావరణలో ఉపాధ్యాయులతో కలిసి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షులు గుణశేఖరన్, ప్రదాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, సంఘ నాయకులు వాసు, సుబ్రమణ్యంపిళ్లై, రంగనాథం, మణిరెడ్డి, భువనేశ్వర్, నజీర్ భాషా, గణపతి, చిన్నదొరై, శివాజి, గుణశేఖర్, మురళీధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమాభాయి, ఉష, భారతి, వాణి, విష్ణు ప్రియ, అక్తర్ మండల వనరుల కేంద్ర సిబ్బంది నదియా,సతీష్, సీఆర్పీ రాజన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో నగరి ప్రతిభ



ప్రజాశక్తి-నగరి: యువజన సర్వీసుల శాఖ సెట్విన్ వారిచే నిర్వహించన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జానపద గీతం (బందం) లో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి యువజనోత్స్వాల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. కేఎల్ యూనివర్సిటీ, గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో కళాశాల విద్యార్థులు మాధవి, మమత, హారతి, రిషిత, ధాత్రి మంజూ, హరిత, సాము, సూర్య, కరుణ కుమార్ లు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారిని విద్యార్థులు–కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్.ఎం.అరుణ కుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ షర్మిల, డాక్టర్ సుహాసిని, బాషా ఇతర అధ్యాపక బందం అభినందనలు తెలిపారు.

కుప్పంలో చంద్రబాబు పర్యటన ఖరారు

ప్రజాశక్తి-గుడిపల్లి: కుప్పం నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన 4, 5, 6వ తేదీల్లో ఖరారైనట్లు కుప్పం నియోజకవర్గ పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా 6 తేదీన గుడిపల్లి మండలంలో చంద్రబాబు పర్యటిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు టి.ఎం.బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 తేదీ ఉదయం 11 గంటల ప్రాంతంలో గుడిపల్లి మండలంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని.. మండలంలోని గుత్తార్లపల్లి, కోటపల్లి, బిజీగానిపల్లి మీదుగా గుడిపల్లి చేరుకుంటారని.. గుడుపల్లి క్రాస్ మీదుగా చిన్న గొల్లపల్లి, పెద్ద గొల్లపల్లి, వయా సంగనపల్లి మీదుగా మండలంలో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పింఛన్ల వారోత్సవాలు విజయవంతం




ప్రజాశక్తి-యాదమరి: సామాజిక పెన్షన్ల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని మోర్దానపల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయం వెలుపల అభివద్ధి పథకాలు జాబితా తెలిపే బోర్డులు చిరిగి పోవడం గమనించి సిబ్బందిని మందలించారు. వాటి స్థానములో క్రొత్త బోర్డులను వెంటనే పెట్టించాలని ఆదేశించారు. రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేసి స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లి పథకాల అమలుకు కషి చేయాలని తెలిపారు. ఈనెల 3 నుంచి నిర్వహించే పింఛను వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మీనామనోజ్ కుమార్‌రెడ్డి, ఎంపీడీవో శివరాజ్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వింత చదరాలతో నూతన సంవత్సరానికి స్వాగతం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: వింత చదరాలతో నూతన సంవత్సరాని స్వాగతమని గణిత అవధాని అరుణ శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వింత చదరాలతో నూతన సంవత్సర స్వాగతం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గణిత అవధాని ప్రసాద్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు చరిష్మా, చందన వింత చదరాలతో ఎటుకూడినా 2023 వచ్చేలా పూరించారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



ప్రజాశక్తి-వి.కోట: రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం.. అభివద్ధియే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకెళ్తున్నారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్ తెలిపారు. వి.కోటలోని స్త్రీ శక్తి భవనంలో సోమవారం మండలానికి నూతనంగా మంజూరైన పెన్షన్లను జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా జగనన్న ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా లబ్ధిదారులకు పింఛన్లను పెంచి అందిస్తున్నారని తెలిపారు. అలాగే అర్హత ప్రామాణికంగా లబ్ధిదారులకు నూతన పెన్షన్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా మెగా చెక్కును ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందించారు. అనంతరం నూతనంగా ఎంపిక కాబడిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశమయ్యారు. ప్రజల చెంతకు నేరుగా ప్రభుత్వాన్ని తీసుకొచ్చే కార్యక్రమానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లకు పోటీకాదని.. వాలంటీర్లకు అన్ని విధాలా రక్షణగా ఉండేవారన్నది గుర్తు పెట్టుకోవాలని సూచించారు. నాయకుడు అవసరం లేని సమాజాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నిర్మించారని.. ప్రతి 20 ఇళ్లలో ఒకరిని తీసుకొచ్చి నాయకత్వం అప్పగించారన్నారు. మన ప్రభుత్వం ఏం చేసింది.. జగనన్న ఏం చేస్తున్నాడు .. మన ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడనే విషయాలను నిత్యం ప్రజలకు తెలియజేయాలని సభ్యులకు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ యువరాజ్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్ వైస్ ఎంపీపీలు తమీంఖాన్, లక్ష్మణ్ రెడ్డి, జిల్లాపరిషత్ సలహా మండలి సభ్యులు గౌస్, రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి పి.ఎన్.నాగరాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి నేతలు గోపిరెడ్డి సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితుడికి కోదండరామిరెడ్డి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి పంచాయతీ 49.కొత్తపల్లిమిట్ట గ్రామానికి చెందిన ఆర్ము గానికి వల్లివేడు గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త భగవద్గీత ఉపన్యాసకులు కోదండరామిరెడ్డి సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఆర్ముగం ఏడేళ్ల క్రితం కూలీ పనికి వెళ్లి చెట్టుకొమ్మ మెడకు తగలడంతో 20 అడుగుల ఎత్తు నుంచి కిందపడ్డాడు. శరీరంలో సగభాగం పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కోదండరామిరెడ్డి కొత్తపల్లి సుధాకర్‌తో కలిసి ఆర్ముగాన్ని పలకరించి రూ.3 వేలు ఆర్థిక సాయం అందించారు.



ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారు..!



ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని సోనియాగానిపల్లి మఠం ఎంకేపురం పంచాయతీలలో సోమవారం వైఎస్ఆర్ పింఛను కానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అవ్వ, తాతలు, అక్కా చెల్లెమ్మల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆశయమన్నారు. వారికి అండగా నిలబడి ఆర్థికంగా ఆదుకోవాలన్న ఉద్దేశంతోనే వైఎస్సార్ పింఛను కానుకను రూ.2,500 నుంచి రూ.2,750 లకు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర, కోదండరెడ్డి, ఎంపీడీవో హేమమాలిని, వైసీపీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీ సచివాలయం వద్ద జడ్పీటీసీ అమాస కుసుమకుమారి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి కళావతి, పలువురు పాల్గొన్నారు.



శాంతిపురం: పాదయాత్రలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సొన్నేగానిపల్లి, ఎంకేపురం, మఠం, దండికుప్పం పంచాయతీలలో నిర్వహించిన పింఛను పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రూ.2,500 పెన్షన్‌ను ప్రస్తుతం రూ.2750 కు పెంచి ఇస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అండగా ఉంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సొన్నేగానిపల్లి, దండికుప్పం, మఠంఎంకేపురం పంచాయతీల సర్పంచ్ లు పుష్పవతి మంజునాథ్, తేజ మోహన్, మురళి, పుష్ప చక్రపాణి రెడ్డి, ఎంపీటీసీలు చంద్ర, సులోచనమ్మ, ఓబుల్ రెడ్డి, మాజీ రెస్కో ఛైర్మన్ జె చక్రపాణిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం మండల విద్యాశాఖాధికారి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు దేశయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు రామమూర్తి, సహాధ్యక్షులు కల్పన, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు పీతాంబరరెడ్డి, జిల్లా కో కన్వీనర్ లోకనాథం, మండల మహిళా కమిటీ కన్వీనర్ సుభాషిణి, చెన్నకేశవులు, సిద్దిలక్ష్మి, కామరాజు, రామకష్ణ, లోకనాథం, శంకర్, తాతిరెడ్డిరామచంద్ర రెడ్డి, బాలు, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్‌రాజు, విజయలక్ష్మి, పుల్లూరు మురళీరెడ్డి, డాక్టర్ బండి ప్రభాకర్‌రెడ్డి, గోను శ్యామల తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-నగరి: నగరిలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను డీఎస్పీ కె.రవికుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక ఆటపై దష్టి సారించాలని.. ఆరోగ్యంతో పాటు మనస్సుకు ఉత్సాహం ఉంటుందని తెలిపారు. కార్యనిర్వాహకులు బాబు మాట్లాడుతూ ఏటా నగరి ప్రీమియర్ లీగ్ జరుగుతుందని.. ఎవరైతే ఫైనల్‌లో గెలుపొందుతారే తర్వాత ప్రీమియర్ లీగ్ పోటీలకు కార్యనిర్వాహకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. పోటీలను నిర్వహించడానికి సహాయ సహకారాలు అందిస్తూ మొదటి బహుమతిగా రూ.30 వేలు అందించిన టీఆర్ఎస్ అమతరాజు నాడార్, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించనున్న ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఎంకే ప్రకాష్, జాతీయ కార్యదర్శి గోవిందస్వామి ధన్యవాదాలు తెలిపారు.

మొహిద్దీన్‌బాషాకు సన్మానం




ప్రజాశక్తి-పలమనేరు: వక్ఫ్ బోర్డు సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన మొహిద్దీన్‌బాషాను సోమవారం తమ స్వగృహంలో పలువురు పుర ప్రముఖులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా, బీసీ నాయకులు వెంకటరమణ, కుమార్, యూసుఫ్‌ఖాన్, ఖలీమ్ బాషా, ఖాదర్ బాషా, అసర్ అల్తాఫ్ రఫీతోపాటు మైనారిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష సామాగ్రి వితరణ



ప్రజాశక్తి-రామకుప్పం: కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో రామకుప్పం మండలంలోని కెంపసముద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ చేశారు. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్, సంస్థ సౌత్ ఇండియా కార్యదర్శి మనోహర్‌రెడ్డి, ప్రతినిధి దినేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి వివిధ రకాల అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. అనంతరం ఉభయ దేవేరులతో పాటు స్వామి వారిని పట్టు వస్త్ర సుగంధభరిత పుష్పాలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు సర్వదర్శన భాగ్యం కల్పించారు. మండంలోని భక్తులే కాకుండా తిరుమల–తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నడిచే ఆలయ



దర్శన బస్సులలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కోవిడ్ నిబంధనలను పాటిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ క్రమంలో భాగంగా ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకున్నా భక్తులకు ఆలయ ఆర్చకులు ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ బాబు, శరాబ్ గణేష్, అర్చకులు, ఆలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సీతారాముల గ్రామోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని మొగిలి వెంకటగిరి గ్రామంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని గ్రామస్థులు సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి మేళ తాళాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, సర్పంచ్ దీప్తిరెడ్డి, ప్రకాష్, మురళీ, రాజా, బాలాజీ, గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: మండలంలోని వేపంజేరి శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలో మొదటగా అర్చకులు తిరుప్పావై, సాత్తుమొర అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి ఉత్తర ద్వారం వైపు భక్తులు ఉదయం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ వెంకటేశులురెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దారెడ్డి, ఎట్టేరి, సిద్దేశ్వర కొండ పశువైద్యాధికారులు నాగాంజనేయులు, మాధవి, వేపంజేరి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీకష్ణ, గురుకుల పాఠశాల టీచర్లు ఇందుమతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల: మంగలంపేటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో స్వామివార్లకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామి అమ్మవార్లు పుష్ప పల్లకీపై పురవీధుల్లో ఊరేగుతుండగా భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆనంతకుమారాచార్యులు, శేషాద్రి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఉభయధారులుగా రాష్ట్రపాల ఏకరి కార్పోరేషన్ ఛైర్మన్ మురళీధర్ వ్యవహరించారు.

సోమల: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని వైష్ణవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అతి పురాతన ఆలయం ఆవుల పల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కమ్మపల్లి, నంజంపేట, వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలమనేరు: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జరిగిన ప్రత్యేక పూజలలో సోమవారం మాజీ మంత్రి



అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. కొలమాసనపల్లిలో వెలసియున్న రామాలయంతో పాటు సెల్వరాయ స్వామి ఆలయంలలో జరిగిన వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు సెల్వరాజ్, లక్ష్మి నారాయణ, నాగరాజురెడ్డి,



గణేష్, రామ్మూర్తి, గిరి తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం : రాళ్ళబూదుగురులోని కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శివాలయం, నడింపల్లి, కెనమాకులపల్లి గ్రామాలలోని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: కడపనత్తం పంచాయతీ పరిధిలో వెలసిన



శ్రీఅలివేలు మంగమ్మ పద్మావతీ అమ్మ సమేత శ్రీనలగుండ్రాయ స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త మురళీస్వామి , ప్రధాన అర్చకులు రామకష్ణాచార్యులు పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు పంచిపెట్టారు.

జనరల్ వార్తలు

మండల విద్యాశాఖాధికారి ఇంట్లో చోరీ



ప్రజాశక్తి-పూతలపట్టు: మండల విద్యాశాఖాధికారి కష్ణారెడ్డి ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఎంఈవోపాటు భార్య సైతం విధులకు వెళ్లడంతో గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న సీఐ ఆశీర్వాదం, ఎస్ఐ హరిప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చిత్తూరు నుంచి వేలిముద్ర నిపుణులు చేరుకుని వేలిముద్రలను సేకరించారు. పూతలపట్టు ఎస్సై హరిప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం..నిందితుడి అరెస్టు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గత నెల 26వ తేదీన బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి ద్విచక్రవాహనాన్ని వదిలి పారిపోగా.. రూ.25 వేలు విలువైన కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. లక్కనపల్లి గ్రామానికి చెందిన నందగా గుర్తించారు. సోమవారం అతడిని బైరెడ్డిపల్లి సెంటర్ బస్టాండ్ వద్ద పారిపోతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు.

కారు ఢీకొని ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: గుర్తుతెలియని కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన రొంపిచెర్ల సమీపంలోని జమ్ము చెరువు మలుపు వద్ద ఆదివారం జరిగింది. బాధితుల కథనం మేరకు.. ఫజులుపేటకు చెందిన ఎం.రఘునాథరెడ్డి(45), భార్య నిర్మల(35), కుమార్తె రోహిత(8) జనవరి ఒకటో తేదీన సదుం అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్ళి తిరిగి సాయంత్రం ఇంటికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా జమ్ము చెరువు మలుపు వద్ద రొంపిచెర్ల నుంచి పీలేరు వెళుతున్న గుర్తు తెలియని కారు ఢీకొంది. ప్రమాదంలో ద్విచక్రవాహనంలోని రోహితకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సోమవారం సాయంత్రం రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-యాదమరి: సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా యాదమరి ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవాన్ని మండలంలోని మహిళా ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి కోరారు. డీఈవో పాల్గొంటారని తెలిపారు.

అంతర్ జిల్లా పోటీలకు ఇద్దరు విద్యార్థినులు



ప్రజాశక్తి-పలమనేరు: మండిపేట కోటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు కుమారి, హేమావతి అంతర్ జిల్లా ఎస్‌జీఎఫ్ పోటీలలో అండర్–17 విభాగంలో వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవో లీలారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవోతోపాటు ప్రధానోపాధ్యాయులు ఈశ్వరప్రసాద్, ఉపాధ్యాయుల బందం అభినందించారు.

రీ సర్వేలో తప్పులను సవరించాలి



ప్రజాశక్తి- రామకుప్పం: రీ సర్వేలో జరిగిన తప్పులను సవరించాలని విజలాపురం గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభలో రైతులు కోరారు. సోమవారం సర్పంచ్ బాబురెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

చేమూరులో వైద్య శిబిరం

ప్రజాశక్తి-తొట్టంబేడు: చేమూరులో సోమవారం కాసరం వైద్యాధికారి డాక్టర్ అనూష ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. చేమూరులో ఇటీవల జ్వరాలు విజంభించాయి. ఆ గ్రామంలో విధులు నిర్వర్తించే వైద్య సిబ్బందితో జ్వరాల సమాచారం తెలుసుకున్న డాక్టర్ అనూష వైద్యం శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ పలువురు వైరల్ జ్వరాల బారిన పడినట్లు గుర్తించారు. వారికి మందులు అందజేశారు. కోవిడ్‌పై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ మాస్కులు ధరించాలని..భౌతిక దూరం పాటించాలని, శానిటైజరు వినియోగించాలని సూచించారు. జ్వరం సోకిన వారు తప్పకుండా కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ శాంతకుమారి, ఏఎన్ఎం రోజా, ఎంఎల్ హెచ్ పీ జలజ, హెల్త్ అసిస్టెంటు వెంకటేష్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలోనే అభివృద్ధి



ప్రజాశక్తి- తొట్టంబేడు: దివంగత మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి హయాంలోనే రౌతుసూరమాల పంచాయతీ అభివద్ధి చెందిందని తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తొట్టంబేడు మండలం రౌతుసూరమాలలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం నిర్వహించారు. గాలి మురళీనాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బొజ్జల గోపాలకష్ణారెడ్డి, పోతుగుంట గురవయ్యానాయుడు హయాంలో రౌతుసూరమాల ప్రాంతంలో కజారియా, గ్రీన్ ప్లై, సిరామిక్స్ వంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం కూడా వెంటనే చెల్లించారని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. పోలీసుల వివరాలు మేరకు వరదయ్య పాలెం మండలం చిన్న పాండూరు సమీపంలోని తెలుగుగంగ ఉపకాలవలో పడి వెంకయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడా లేక ఇతర కారణలు తెలియాల్సి ఉంది. మృతుడు నెల్లూరు జిల్లా గొలగమూడి గ్రామానికి చెందిన వ్యక్తి. శ్రీసిటీలోని పరిశ్రమంలో వృత్తిరీత్యా ఇక్కడ నివాసం ఉన్నట్లు స్థానికులు తెలిపారు.